*అల్లాహ్ పేరుతో*

# ఖుర్ఆన్ లోని 80% పదాలు

## (తేలికగా కంఠస్థం చేయటానికి తయారుచేయబడిన పదాల పట్టిక)

*దీనిపై ఇంకా పరిశీలన జరుగుతున్నది. దీనిని ఉపయోగించే ముందు దయచేసి ఎవరైనా పండితుడికి చూపించండి.*

*మీ అభిప్రాయాలు మరియు ఇందులో ఉపయోగపడే మరిన్ని వివరాలు దయచేసి www.understandquran.com తెలియపరచండి.*

*అల్లాహ్ పేరుతో*

**మీరు ఈ పదాల జాబితాపై గట్టిపట్టు సాధించినట్లైతే, దివ్యఖుర్ఆన్ యొక్క ప్రతివాక్యం లోని 9 పదాలలో దాదాపు 7 పదాలు పట్టిక నుండి నేర్చుకున్నవే ఉంటాయి. కేవలం రెండింటిని మాత్రమే మీరు అర్థం చేసుకోవలసి ఉంటుంది.**

(గణాంకశాస్త్ర సగటు (statistical average) అంచనా ప్రకారం ప్రతి దివ్యఖుర్ఆన్ గ్రంథంలో సామాన్యంగా 600 పేజీలుంటాయి, ప్రతిపేజీలో దాదాపు 15 వాక్యాలుంటాయి)

1. దివ్యఖుర్ఆన్ లోని మొత్తం పదాలలో అంటే దాదాపుగా 77,800 పదాలలో 82.6% (64282) పదాలు ఈ పట్టికలోనే ఉన్నాయి.
2. మొదటి ఆరు పేజీలలో ఉన్న పదాలు తరచుగా, మాటిమాటికీ వస్తుంటాయి. వాటిలో కొన్ని పదాలు పట్టికలోని ఇతర పదాలతో కలసి వస్తుంటాయి. మొత్తం పదాలలో అవి ఒక పెద్ద భాగాన్ని 41.5% (32263) ఆక్రమిస్తున్నాయి.
3. దివ్యఖుర్ఆన్ లో ఆ నామవాచకం లేదా క్రియాపదం (వివిధ రూపాలలో) ఎన్నిసార్లు వచ్చిందనే విషయం నామవాచకం ప్రక్కన ఉన్న సంఖ్య (7-14 పేజీలు)& క్రియాపదం ప్రక్కన ఉన్న సంఖ్య(15-33 పేజీలు) తెలియజేస్తుంది.
4. ప్రతి క్రియాపదంతో పాటు భూతకాలం(past tense), అసంపూర్ణ భూతకాలం(imperfect tense), విధ్యాద్యర్థకం అంటే తప్పక చేయవలసిన (imperative), వాస్తవిక క్రియావిశేషణం(active participle) మరియు కృత్తు అంటే క్రియాజన్యమైన నామవాచకం(verbal noun) రూపాలు ఇవ్వబడినవి. వీటి ఆధారంగా మీరు మొత్తం క్రియాపదాల పట్టికను స్వయంగా తయారుచేసుకోగలరు. నమూనా పట్టికలు పుస్తకం చివరిలో ఉన్నాయి.
5. ప్రతి పదం యొక్క అతి మామూలు అర్థాలు తీసుకోబడినవి. వాక్యంలోని సందర్భాన్ని బట్టి కొన్ని పదాలకు వేరే అర్థాలు కూడా రావచ్చు. అటువంటి పదాలు చాలా తక్కువగా ఉన్నాయి.

**సంక్షిప్త పదాలు (Abbreviations)**

***mg***-పుంలింగం ***fg***-స్త్రీ లింగం ***br. pl***-ప్రత్యేక బహువచనం

***sg***-ఏకవచనం ***dl***-ద్వివచనం ***pl***-బహువచనం

***sb***-ఎవరైనా ***st***-ఏదైనా ***ss***-ఎవడైనా లేక ఏదైనా

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

## పీఠిక

అన్ని రకాల ప్రశంసలు అల్లాహ్ కే చెందును మరియు ప్రవక్త ముహమ్మద్ పై అల్లాహ్ శాంతి మరియు దీవెనలు కురిపించుగాక! అల్లాహ్ తన చిట్టచివరి దివ్యగ్రంథంలో స్పష్టంగా ఇలా ప్రకటించెను - "ఈ గ్రంథం(దివ్యఖుర్ఆన్) శుభదాయకమైనది. ప్రజలు ఇందులోని సూక్తుల గురించి యోచించటానికి , బుద్ధిమంతులు గుణపాఠం గ్రహించడానికి మేము నీ దగ్గరకు పంపాము.[దివ్యఖుర్ఆన్ 38:29]." ఆ దివ్యగ్రంథం యొక్క గొప్పతనాన్నే అర్థం చేసుకోకుండా దాని వచనాలపై ఎలా యోచించగలం? ఒకసారి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా ప్రకటించారు "దివ్యఖుర్ఆన్ నేర్చుకుని (అధ్యయనం చేసి), (ఇతరులకు) బోధించేవారే మీరందరిలో ఉత్తమమైనవారు" [సహీ బుఖారీ].

పైన పేర్కొనబడిన లక్ష్యాలను సాధించటానికి కొంతవరకైనా సహాయపడే విధంగా ఈ పుస్తకం తయారుచేయబడినది. దీనిని చదువుతున్నప్పుడు దయచేసి క్రింద తెలుపబడిన కొన్ని విషయాలను (వెనుక కవర్ పై ఉన్నవాటితో పాటు) బాగా గుర్తుంచుకోవలెను.

1. ఏదైనా పదానికి ఒకటి కంటే ఎక్కువ భిన్నమైన అర్థం గల పదాలు ఉన్నట్లైతే, వాటి మధ్య సెమికోలన్ (;) గుర్తు ఉంచటం జరిగినది. ఉదా, - (కన్ను; వసంత ఋతువు عَيْن). ఇంకా ఏదైనా పదానికి దగ్గరి పోలికలు గల ఒకటి కంటే ఎక్కువ పదాలు ఉన్నట్లైతే వాటి మధ్య కామా (,) ఉంచటం జరిగినది. ఉదా, - (మీద, పైన عَلَى)
2. ఈ పుస్తకంలో వ్రాయబడిన పదం యొక్క చివరి అక్షరం పై అచ్చుగుర్తు ( ٌ ً ُ َ ) లేకపోయినట్లైతే, ఆ పదం వాడబడిన సందర్భాన్ననుసరించి ఆ చివరి అక్షరం పై ఏదో ఒక అచ్చు గుర్తు రావచ్చు. పదం ప్రారంభంలో ఒకవేళ 'ال' వచ్చినట్లైతే, చివరి అక్షరం పై తన్వీన్ ( ٌ ٍ ً ) రాదు.
3. ప్రతి పేజీ క్రిందిభాగంలో ఎడమవైపున ఆ పేజీలో పేర్కొనబడిన పదాలన్నీ దివ్యఖుర్ఆన్ లో మొత్తం ఎన్నిసార్లు వచ్చాయనేది తెలుపబడినది. క్రిందిభాగంలో కుడివైపున ఆ పేజీ వరకు మీరు నేర్చుకున్న మొత్తం దివ్యఖుర్ఆన్ పదాల శాతం (అంటే మీరు ఇప్పటి వరకు జ్ఞాపకం పెట్టుకున్న మొత్తం పదాల అర్థాలు) తెలుపబడినది.
4. దాదాపుగా అన్నిచోట్ల పదాలను అన్వేషించటానికి (వెతకటానికి) వీలుగా అక్షరక్రమంలో ఉంచటం జరిగినది.
5. ద్వివచనపదాలు(dual number) మరియు స్త్రీలింగ పదాలు దివ్యఖుర్ఆన్ లో చాలా తక్కువ చోట్ల వాడబడినవి. కాబట్టి ప్రారంభంలో ఇటువంటి పదాలకు తక్కువ ప్రాముఖ్యం ఇవ్వవచ్చు.
6. కొన్ని క్రియాపదాల ప్రక్కన నక్షత్రపు చిహ్నం(*) ఇవ్వబడినది. అటువంటి క్రియాపదాల యొక్క అన్ని రకాల క్రియా రూపాలు "Some Important Verbs Used in the Holy Qur'an." అనే పుస్తకంలో వ్రాయబడినవి.
7. దాదాపు అన్నిరకాల క్రియాపదాలకు వాస్తవికకర్తరూపం (active voice معروف) ఉదాహరణలు మొదటి వాక్యంలోను మరియు కర్మణ్యర్థక రూపం (passive voice مجهول) ఉదాహరణలు చివరిలోను ఇవ్వబడినవి.
8. ఇతర భాషల మాదిరిగానే కొన్ని చైతన్యవంతమైన క్రియాపదాల మరియు నామవాచకముల తర్వాత పూర్వపదాలు preposition ఉంటాయి. ఉదారహణ - నమ్మకం ఉంచు believe in: آمَنَ بِ . కాని కొన్ని సందర్భాలలో పూర్వపదం preposition మార్చినచో ఆ పదపు అర్థం కూడా మారిపోతుంది. ఉదారహణ - పొందు get; బండి ఎక్కు get in; చేరు get at; get by, విడుదల పొందు get off, పైకెక్కు get on, etc. వివిధ పూర్వపదాలతో (prepositions) కూడిన కొన్ని ముఖ్యమైన క్రియాపదాల పట్టిక 34వ పేజీలో ఇవ్వబడినది.

<u>ముఖ్యమైన ప్రామాణికాలు Important References</u>

(1) قائمة معجمية بألفاظ القرآن الكريم ودرجات تكرارها: د. محمد حسين ابوالفتوح. مكتبة لبنان. لبنان. 1990. (2) المعجم المفهرس لألفاظ القرآن الكريم: محمد فؤاد عبدالباقي .